

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 15 అక్టోబర్ 2024 పేజీలు 9


## మలక్‌పేట సేఫ్ పిల్లల

# హాస్పిటల్‌లో దారుణం

- వైద్యుల నిర్లక్ష్యంతో 3నెలల బాబు మృతి చెందాడని తల్లిదండ్రుల ఆరోపణ
- తల్లిదండ్రులకు తెలియకుండా పోలీసుల సహాయంతో బాబు బాడీ ఉస్మానియా మార్చురీకి తరలింపు




హైదరాబాద్ మేజర్ న్యూస్ :మలక్‌పేట సేఫ్ పిల్లల హాస్పిటల్ లో దారుణం జరిగింది.వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ 3నెలల బాబు మృతి చెందాడని తల్లిదండ్రుల ఆరోపించారు.మహబూబ్ నగర్ జిల్లా అక్కారం గ్రామం కు చెందిన కేతావత్ హనుమంత్ తమ 3నెలల బాబు నిమోనియా తో అస్వస్థతకు గురి కావడంతో అక్టోబర్ 9వ తేదీ మలక్ పేట లోని సేఫ్ చిల్డర్న్ హాస్పిటల్ కు తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల నుంచి ఐసియూ లో ఉంచిన సేఫ్ హాస్పిటల్ వైద్యులు బాబు ఆరోగ్యం మెరుగైందని నిన్నటి రోజు జనరల్ వార్డుకు మార్చరని, ఈ రోజు సాయంత్రం డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు చెప్పారని,ఇంతలోనే మధ్యాహ్నం నర్స్ వచ్చి ఇంజెక్షన్ వేసిన 10 నిమిషాలకే బాబు మృతి చెందాడని తండ్రి హనుమంత్ ఆరోపించారు. బాబు చనిపోయిన కొద్ది సేపటిలోనే పోలీసులు చేరుకుని బాబు బాడీ ఉస్మానియా మార్చురీకి తరలించడం జరిగిందని,తమ బాబును తమకు ఇవ్వాలని హాస్పిటల్ ముందు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు. హాస్పిటల్ సీజ్ చేసి,వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాబు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై

# చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మోండా మార్కెట్ లోని కుమ్మరిగూడ లో గల ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలికి చేరుకొని ఆలయంలోకి వెళ్ళి పరిశీలించారు. పోలీసు అధికారులు, స్థానికులను ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు మత ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి వరకు బతుకమ్మ, దుర్గామాత నవరాత్రులు ఎంతో ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరిగింది, ఇంతలోనే ఈ ఘటన జరగడం బాధాకరం అన్నారు. ఈ ఘటన తో ఒక వర్గం ప్రజలు తమ మనోభావాలను దెబ్బతీసే చర్యగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఘటన లో ఇద్దరు ముగ్గురు వరకు బాగస్వాములు అయినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారని, వారిలో ఒక్కరు మాత్రమే పోలీసుల అదుపులో ఉన్నారని తెలిపారు. ఈ ఘటనలో ఎంతమంది ఉన్నారో పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మోండా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అద్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, మహేందర్, మహేష్, సత్యనారాయణ, అమర్ తదితరులు ఉన్నారు.

## ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే

- శేరిలింగంపల్లి నియోజకవర్గంను పార్టీ సభ్యత్వంలో నెంబర్ వన్‌గా నిలపాలి
- ఎంపీ రఘునందన్ రావు
- రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా 2లో

## మీ సేవా ధృవీకరణ పత్రాల దరఖాస్తులను

# సోమవారంలోగా పరిష్కరించాలి

### –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మీ సేవాద్వారా వివిధ ధృవీకరణ పత్రాలకోసం దరఖాస్తు చేసుకున్న వాటన్నింటిని వచ్చే సోమవారంలోగా పరిష్కారం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 156 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి, సి.ఎం. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా సత్వరమే పరిష్కారం చేయాలని ఆయన సూచించారు. మీ సేవాద్వారా వివిధ సర్టిఫికేట్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి ఆర్జీలను ఏమాత్రం పెండింగ్‌లో ఉంచకుండా వచ్చే సోమవారంలోగా అన్ని పరిష్కారం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు కదిరవన్‌ఈ. వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్,దశరథ్‌సింగ్,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న, పెరిక యాదయ్య,ఆర్.కోటాజీ,పవన్‌కుమార్, డా. సురేందర్, ఆర్. రోహిణి, ఇలియాజ్ అహ్మద్,షఫీమియా తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ బేష్ : ఒడిస్సా ట్రైనీ ఐ.ఏ.ఎస్‌ల బృందం






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఒడిస్సా 2023 బ్యాచ్ కు చెందిన ప్రొబెషనరీ ఐఏఎస్ అధికారుల బృందం జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం నిమిత్తం సోమవారం నగరానికి విచ్చేశారు.

ఈ సందర్భంగా వారు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి జీహెచ్ఎంసీలో ట్యాక్స్, ఫైనాన్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి కీలక విభాగాల్లో జీహెచ్ఎంసీ తీసుకుంటున్న చర్యలను, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం, ప్రజలకు అందిస్తున్న ఆధునిక సేవలు, సాంకేతికతపై అధ్యయనం చేశారు. జీహెచ్ఎంసీ ఆయా విభాగాల ఉన్నతాధికారులు ఐ.ఏ.ఎస్ ల బృందంతో కమాండ్ కంట్రోల్ రూం సమావేశమై పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, జీహెచ్ఎంసీ ఆదాయ వనరులు సమకూర్చుకుంటున్న చర్యల గురించి, పర్యావరణ సుస్థిరత కోసం తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఐ.ఏ.ఎస్ లు అడిగిన పలు ప్రశ్నలకు జీహెచ్ఎంసీ అధికారులు ఆయా అంశాలపై వివరించారు.

ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను చెల్లింపుల కోసం ఆన్ లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని, జీహెచ్ఎంసీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. జీ.ఐ.ఎస్ బ సర్వే ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని ఆస్తులన్నింటినీ మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రాపర్టీ ట్యాక్స్ వన్ టైం సెటిల్మెంట్ అవకాశాన్ని ప్రజలకు ఇవ్వడంతో ఏక కాలంలో పెద్ద మొత్తంలో ఆస్తిపన్ను వసూలైందని తెలిపారు. జీహెచ్ఎంసీ పలు విధానాలతో ఆర్థిక వనరులను పెంచుకుంటుందని వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె అస్తి పన్ను కమర్షియల్ రెసిడెన్షియల్ పన్ను లెక్కింపు విధానం గురించి వివరించారు.

శానిటేషన్ జాయింట్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నగరంలో శానిటేషన్ నిర్వహణకు చేపట్టిన పలు చర్యలు, పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, స్వచ్ఛ ఆటో ల ద్వారా ఇంటింటి నుండి చెత్త సేకరణ చేస్తున్నారని, సేకరించిన చెత్తను ప్రాసెసింగ్ చేయడం లాంటి వివరాలను, భవన నిర్మాణ వ్యర్థాల తరలింపుకు తీసుకుంటున్న చర్యలు, రీసైక్లింగ్ గురించి వివరించారు. హైదరాబాద్ నగరాన్ని పచ్చ, స్వచ్ఛ సిటీగా మార్చడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. నగరంలో రోజుకు 8 వేల మెట్రిక్ టన్నులకు పైగా సాలిడ్ వ్యర్థాల ట్రీట్మెంట్ ద్వారా రీసైక్లింగ్ జరుగుతుందని తెలిపారు.

అనంతరం ఐ.ఏ.ఎస్ ల బృందం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఓ.ఎస్.డి అనురాధ కంట్రోల్ రూం పనితీరును వారికి వివరించారు. పౌరుల ఫిర్యాదులను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ సిస్టం ను అమలవుతుందన్నారు. దీంతో పౌరులు ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేసి వాటి పరిష్కారం గురించి ట్రాక్ చేసుకోని పరిష్కారం చేస్తున్నట్లు . దీంతో పిరుదులు పరిష్కారం జాప్యం లేకుండా పరిష్కారం చేస్తున్నట్లు పరిష్కారం అయిన తిరిగి పిర్యాదు దారునుండే జవాబు చెప్పడం జరుగుతున్నట్లు వివరించారు

ఈ సందర్శనలో ప్రొబెషనరీ ఐ.ఏ.ఎస్ లు ఆశ్ని ఏ.ఎల్, కస్తూరి పాండ, తేజస్విని బేహేరా, దుద్వల్ అభిషేక్ దిలీప్, ప్రణీత దాష్, ప్రేక్ష అగర్వాల్, సి. సరవనన్, ఎం.సి.హెచ్.ఆర్.డి ఫ్యాకల్టీ శ్రీనివాసరావు లు ఉన్నారు. .


జీహెచ్ఎంసీ అధికారులు సాలిడ్ వేస్ట్ ఎస్.ఈ కోటేశ్వర్ రావు, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, చీఫ్ పి ఆర్ ఓ మహమ్మద్ ముర్తుజా అలీ, ఓ.ఎస్.డి లు అనురాధ, ఏ వి.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే హిందూ దేవాలయలపై దాడి జరుగుతుంది : బండి సంజయ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : హిందూ దేవాలయాలపై దాడి చేసే వారు పిచ్చోళ్ళుగా పోలీసులు చెప్పడం సరికాదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ గుడిని సోమవారం రాత్రి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడ్డ వ్యక్తి పిచ్చోడని పోలీసులు ముద్ర వేస్తున్నారని. పిచ్చోళ్ళకు కేవలం హిందూ దేవాలయాలే ఎందుకు లక్ష్యంగా మారుతున్నాయని ప్రశ్నించారు. ఇది కరెక్ట్ కాదన్నారు.... పోలీసు వ్యవస్థ పై నమ్మకం లేకుండా పోతుందన్నారు... అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం తనను బాధించిందన్నారు. ఇతర మతాల ఆలయాలపై ఆ పిచ్చోళ్లు ఎందుకు దాడి చేయడం లేదు?.పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతోందని పేర్కొన్నారు..ఆలయాలపై దాడులు జరుగుతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు స్పందించడం లేదు,.మేం స్పందిస్తే... బీజేపీని ఉగ్రవాదుల పార్టీగా ముద్ర వేస్తారా, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్న ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ఉగ్రవాద పార్టీ అని వెల్లడించారు . 200ఏళ్ల చరిత్ర కలిగిన ముత్యాలమ్మ దేవాలయంపై దాడి సిగ్గు మాలిన చర్య ఇంతకన్నా దుర్మార్గపు చర్య ఇంకోటి ఉండదని అన్నారు. ఈ సందర్భంగా విగ్రహాల ధ్వంసంపై పోలీసులతో బండి సంజయ్ మాట్లాడారు. అనంతరం మనోహర్ రెడ్డి, ఎస్.కుమార్, ప్రకాశ్ రెడ్డి, స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

## గోవధ నిషేధం-గో సంరక్షణ అమలు చేసేందుకు సినీమా తీయాలని అభిషేక్ అగర్వాల్‌ను సత్కరించిన గో సంరక్షణ సంస్థల ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్తంగా గోవధ నిషేధం, గో సంరక్షణను అమలు చేయాలని కోరుతూ ప్రత్యేకంగా సినీమాను తీయాలని కోరుతూ కాశ్మీర్ ఫైల్స్ ఫేమ్ నిర్మాత అభిషేక్ అగర్వాల్‌ను తెలంగాణ గో సంరక్షణ సంస్థలు ప్రత్యేకంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీభాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నిర్మాత అభిషేక్ అగర్వాల్‌ను, ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దర్ మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రిథేష్ జాగిర్దార్, అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేష్ మహరాజ్,భాగ్యలక్ష్మి దేవాలయం ట్రస్టీ శశికళ, సూర్యప్రకాశ్ తదితరులుకల్సి,ఇటీవలే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా రాష్ట్రీయ పురస్కార్ అవార్డును అందుకున్న కాశ్మీర్ ఫైల్స్ ఫేమ్ నిర్మాత అభిషేక్ అగర్వాల్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేసి, త్వరలో గోవధ నిషేధం,గో సంరక్షణపై ప్రత్యేకంగా సినీమాను తీసి, గోమాతలను రక్షించాలని వారు కోరారు.



జగద్గిరిగుట్ట నూతన సీఐగా నరసింహులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీటీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్ పల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీరామోజు శివ కుమార్ సిఐకి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి టీడీపీ డివిజన్ కమిటీ సిద్దయ్య, అర్జున్, శేఖరరెడ్డి, రాంబాబు, టీ.ఎన్.ఎస్.ఎఫ్ సాయిరామ్, వెంకటేష్, అంజి, శ్రీధర్, మారయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే



***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీనే అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ను పార్టీ సభ్యత్వం లో నెంబర్ వన్ గా నిలపాలి అని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాద్యత మీ అందరి పై ఉందన్నారు.తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ గారు అన్ని అన్నారు.సభ్యత్వ నమోదుకు తక్కువ రోజులు ఉన్నందున వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మక్కా-ఉమ్రాహ్ యాత్రను ముగించుకుని వచ్చిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీకి ఘన సన్మానం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగత కొన్ని రోజులక్రితం టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్)కుటుంబ సభ్యులతోకల్సి పవిత్రమైన మక్కా-ఉమ్రా యాత్రకువెళ్ళి, నగరానికి తిరిగివచ్చిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.యూనియన్ జిల్లా కార్యాలయంలో జిల్లా యూనియన్ తరపున డా. ఎస్.ఎం. హుస్సేనీకి ప్రత్యేకంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ తరపున కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,సభ్యులు ముఖీద్,ఏపిఆర్ఓ మహ్మద్ వహీద్,నాల్గవ తరగతి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బిన్ హసన్, ఉస్మాన్ భాయ్,రామకృష్ణ,ఈ.ఎన్.టి. రాజు, స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ తరపున ఫెరోజ్ అహ్మద్, ముజాహిద్,ప్రియ,సుదర్శన్,లక్ష్మిపతి,ఏజాజ్,సాధిఖ్,అథీఖ్,నవీన్‌లుకల్సి,కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ఎం. హుస్సేనీ (ముజీబ్)ను పూలబోకే అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు.

## పార్లమెంట్ సమావేశంలో గో సంరక్షణ బిల్లును ఆమోదించాలి-జస్మత్ పటేల్-రిథేష్ జాగిర్దార్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃవచ్చే పార్లమెంట్ సమావేశంలో గో సంరక్షణ బిల్లును ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలంటూ తెలంగాణ రాష్ట్ర గో సంరక్షణ సంస్థల ప్రతినిధులు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దర్ మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రిథేష్ జాగిర్దార్,అఖిల భారత హిందూ మహాసభ జాతీయ కార్యదర్శి స్వామి కమలేష్ మహరాజ్,మహంత్ ప్రశాంత్‌దాస్‌జీ మహరాజ్‌లు మాట్లాడుతూ గోవును జాతీయ మాతగా ప్రకటిస్తేనే,దేశంలో గోవులకు తగిన రక్షణ లభిస్తుందని,బక్రీద్ పండుగ పేరిట దేశ వ్యాప్తంగా లక్షలాది గోవులను అతి క్రూరంగా వధిస్తున్నారని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. గోవును జాతీయ మాతగా ప్రకటించాలనే డిమాండ్‌తో గో ప్రతిష్ట ఆందోళన్,గో ధ్వజ స్థాపన భారత యాత్రలో భాగంగా శంకరాచార్య జోతిష్య పీఠాధిపతి ఆవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామి నగరానికి విచ్చేసిన సందర్భంగా తులసీ గో మహాక్షేత్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ కె. శివకుమార్ ఘన స్వాగతం పలికారు.

## ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవా లని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. సోమవారం సికింద్రాబాద్ ముత్యాల మ్మ దేవాలయంలో విగ్రహం ధ్వంసం చేయడా న్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...హిందూ దేవాలయాలపై దాడి ఘటనలు ఆపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. గత కొంత కాలంగా వరుసగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతు న్నా కాంగ్రెస్ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నా రని హిందువుల మనోభావాలు దెబ్బతింటు న్నాయని వాపోయారు. రోహింగ్యాలు వలస కార్మికుల వేషంలో నగరంలో చొరబడి విధ్వం సం సృష్టిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వెంటనే సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని దర్శించి, పోలీసు అధికారులతో సమీక్ష జరిపి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సీఎం ఇల్లు ముట్టడిస్తామని కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చికోటి ప్రవీణ్ కుమార్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

## గాయకుడు ఎన్‌సి శాస్త్రికి ఘననివాళి..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఎన్‌సిశాస్త్రి(70,నాగోల్)మంచి గాయకుడు. దాండియా బృందాల నిర్వాహకుడు. పోలీసుశాఖలో ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు. ఇటీవల మరణించిన గాయకుడు ఎన్‌సీ శాస్త్రికి త్యాగరాయగానసభలో గాయని మల్లాది ఉష ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక సంస్థల గాయనీ గాయకులు పాల్గొని పాటలతో శాస్త్రికి అంజలి ఘటించారు. ఘననివాళులు అర్పించారు. ఉష మ్యూజిక్ కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ సంతాపసభలో మల్లాది ఉష, నాగేశ్వర ప్రసాద్,సావిత్రి,అపర్ణ, శశి, రమాదేవి,గోనె తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయమే విజయ దశమి (దసరా)

### –నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: సమాజంలో చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనమే విజయ దశమి (దసరా) అని జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నవయువ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమాల్లో నవీన్ యాదవ్ పాల్గొన్నారు. రహమత్‌నగర్ ఔట్ పోస్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికైనా చెడుపై మంచే విజయం సాధిస్తుందన్నారు. ఇందుకు రావణుడి సంహారమే నిదర్శనమని తెలిపారు. అదే క్రమంలో నేటి సమాజంలో కూడా కొంత ఆలస్యమైనా నిజమైన ప్రజా నాయకులకే అంతిమ విజయమని పేర్కొన్నారు.



కార్యక్రమంలో రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, యూత్ నాయకులు వి.వెంకట్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలి

### క్రీడాకారిణికి ఉప్పల ఫౌండేషన్ ఆర్థిక సహాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: క్రీడాకారుల్లో వున్న ప్రతిభను గుర్తించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు. సోమవారం నాగోల్ లోని క్యాంపు కార్యాలయంలో జాతీయ యోగాసన పోటీలకు ఎంపికైన పూజితకి ఖర్చుల నిమిత్తం ఉప్పల ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూజిత తల్లి లక్ష్మి, పూర్ణ, డాక్టర్?ఏఆర్?గుప్త, ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నామ సంకీర్తన కార్యక్రమంలో బీజేపీ నేతలు




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి నివాసంలో జరిగిన శ్రీ సాయి నామ సంకీర్తన కార్యక్రమానికి పలువురు బీజేపీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, ప్రశాంత్ కుమార్, కొండా శ్రీనివాస్ తదితరులున్నారు.

## సమాజానికి విలువలు నేర్పే ఒక సామాజిక వేత్త డా. సాయి బాబా మరణం

**- డా. సాయిబాబ మరణం**
**- కేంద్రప్రభుత్వ హత్యే.!**
**- చెయ్యని నేరానికి 90% అంగవైఖల్యంతో శిక్ష అనుభవించారు**
**- డా. సాయిబాబాకు ఘన నివాళులర్పించిన సి. ఎల్. యాదగిరి**

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ సాయిబాబా ది భాజపా కేంద్ర ప్రభుత్వం చేసిన హ త్య అని కవి రచయిత ప్రొఫెసర్ సాయి బాబా మరణం, భారత దేశాన్నికి తీరనిలోటు అని, అణగారిన ప్రజ ల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ దళం,జజ్జనక కళా మండలి సి. ఎల్ ఆధ్వర్యంలో ప్రొ"సాయిబాబాకు ఘననివాళు లు అర్పించారు. ప్రొ" సాయిబాబా 10 ఏండ్లు చెయ్యని నేరాని కి, 90'/, అంగవైకల్యంతో శిక్షను అనుభవిచ్చాడు.దీనికి అస్సలు కారకులు ఎవ్వరు? సమాజానికి విలువలు నేర్పించే ఒక సామజిక కార్యకర్త ప్రొఫెసర్ అయినందువల్లే కదా నరకయాతన పెట్టి చంపారు.ప్రొ" సాయిబాబా ఎప్పుడు మాలాంటి సామాజిక కార్యకర్తల గుండెల్లో పదిలంగానే ఉంటాడు.మీరు చెప్పి న మాటలు,మా చెవ్వులల్లో మొ గుతూనే ఉంటాయి,ఈ దేశంలో కేంద్ర, రాష్ట్రల పాలకులను ప్రశ్నిం చే ప్రతివాడు నక్షలైట్ అయితే, దేశంలో ఉన్న సగం మంది ప్రజలు నక్షలైట్లే.? నక్షల్స్ ను భూటకపు ఎదురు కాల్పులలో చంపితే,సా యిబాబాను జైల్లో నరక యాతన పెట్టి చంపారు.బీజేపీ ప్రభుత్వానికి మనువాదానికీ, వ్యతిరేకంగామాట్లా డిన పౌరహక్కుల నేతలు, ప్రజా, దళిత సంఘాలు, మేధావులు, విద్యార్థులను నిర్భంది%శీ%చి కుట్ర కేసులు పెట్టి చిత్రహింసలు చేసి జైలు పాలుచేస్తున్నారు. నిరంత రం తాడిత, పిడిత ఆదివాసుల, అణగారిన ప్రజల గుండెలల్లో పది లంగా ఉంటూ వారి సమస్యలను వెతికి తీసి బ్రభుత్వాలను ప్రశ్నిస్తే నే గదా ఈ దాడులు, అరెస్టులు, కేసులు, జైలు శిక్షలు, హత్యలు?, ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించేడ మే నేరంగా ప్రభుత్వాలు వ్యవహా రించడం సరైంది కాదని,చివరకు ప్రొ "సాయిబాబా ఎలాంటి నేరం చేయలేదని నిర్దోషిగా విడుదల చేసారు,మానశికంగా, శరీరకంగా వేధించి ఆయన మృతికి ప్రభుత్వ మే బాధ్యత వహించాలి. ప్రొ"సా యిబాబా భౌతికంగా దూరమైన మీరు భూమి,ఆకాశం,సూర్య, చంద్రులు ఉన్నత వరకు చిరంజీ వులై ఉంటారు.నీ త్యాగం,నీ అమరాత్వం వృధాకాదు ఎన్నటికీ. నిజాలను నిర్భ%శీ%యగా మాట్లాడే నాయకులను, కార్యక ర్తలను ఎం త



నిర్భ%శీ%దిస్తే అంత చైతన్యంగా. పుట్ట గొడుగులగా పుట్టుకోస్తారు జాగర్త పాలకులారా.? మీరు చేసే అరాచకాలు,అన్యాయాలు ఎంతో కాలం సాగవు.ప్రజాస్వామిక,మాన వతావా దులందరు ప్రభుత్వాలా నిర్భందాలను,ఖండిచాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR
OS No.743 OF 2024
Between:
Gopidi Sriram Reddy And two others ... Plaintiffs
And
All concerned and another ... Defendants
To,
All Concerned ... Defendant No.1
Please take notice that the plaintiffs have filed the above Suit bearing OS No.743/2024 on the file of Hon'ble Junior Civil Judge cum VII Additional Metropolitan Magistrate at Hayathnagar against you and another to declare them as legal heirs of late Smt. Gopidi Jyothi w/o G. Sriram Reddy The above matter stands posted to 21.10.2024 at 10.30 hours before the above Court for appearance of any person/(s) opposing the same either in person or through an advocate failing which they would be set ex parte and the matter would de decided on merits as per the records.
SCHEDULE OF PROPERTY No.1
All that open Plot No.189 admeasuring 420 Square yards or its equivalent to 351.2 square meters in Survey No.293/10/P of Bandaravirala Village, Abdullapurmet Mandal, Ranga Reddy district within the boundaries as follows:-NORTH : Proposed Gym Yoga & Plot No.196, SOUTH : Plot Nos.190 & 195, EAST : Road, WEST : 30' Wide Road 86 Gum Yoga
SCHEDULE OF PROPERTY No.2
All that open Plot No.26 admeasuring 175 Square yards or its equivalent to 146.3 square meters in Survey Nos.121, 131 and 132 of Pedda amberpet Village, Abdullapurmet Mandal, Ranga Reddy district within the boundaries as follows:-NORTH : Neighbours land SOUTH : 25' Wide Road EAST : Owner's Land WEST : Plot No.25
By order of the Court
G. Narasimha, Advocate
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL COURT JUDGE, CITY CIVIL COURT.
AT: HYDERABAD.
OS.N0.1242 of 2022
BETWEEN:
Devenapalli Rajeshwari ..PLAINTIFF
AND
Barrela Malliah ..DEFENDANT
To:
B.MALLAIAH S/O. Late B. Muthyala, aged about 52 years, Occ: Business, R/o. H,No. Plot No.25, Ranganayakula, Peddemma Colony, Hayathnagar Mandal, Ranga Reddy District.
( DEFENDANT )
NOTICE
PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the above suit for Recovery of Money against you before this Hon'ble court and this Hon'ble court has directed for service of Notice to you. The above case is posted for your appearance on 30-10-2024 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law.
// BY ORDER OF THE COURT //
KHADIZA KHANAM,
ADVOCATE,
H.No.9-4-90, Champapet,
Muslim Basthi Near Jama Masjid, Ranga Reddy District,
T.S. 500079
Cell No:: 6305821519.

# రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు - హయత్ నగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**









హయత్ నగర్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్యస్పందన వస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన ఏర్పడుతుందని, ఎల్బీనగర్ నియోజకవర్గం లో భారతీయ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయనున్నామని, వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, అధ్యక్షురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, నాయకులు గంగాని శ్రీను, యాదగిరి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ , కాలనీ వాసులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికై ఆల్వాల్ డిసికి ఫిర్యాదు చేసిన కాలనీ వాసులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలపై ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి సయ్యద్ మోహిన్ పిర్యాదు చేశారు. ఆయా కాలనీ ల సభ్యులు పిర్యాదు ద్వారా ఎకరువు పెట్టారు. వెంకటాపురం డివిజన్ రాజీవ్ వికర్స్ సెక్షన్ లో సి. సి. రోడ్ల పనులకు అంతరాయం ఏర్పడటం తో పనులు ఆగిపోయాయని, వాటినే వెంటనే పూర్తిచేయాలని, కాలనీ లో పారిశుద్యం అస్తవ్యతంగా మారిందని వివరించారు. విధుల్లో విద్యుత్ దీపాలు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయాన్నారు. ట్రైమర్లు పనిచెయ్యడం లేదని, ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని పిర్యాదులో కోరారు. ప్రజావాణి సందర్భంగా పలు శాఖల అధికారులతో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ పరిధిలో జరుగుతున్నా పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈ ఈ శ్రీకాంత్, ఎ. ఎమ్. సి. నర్సిహమారెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, ప్లానింగ్ అధికారులు, ఎ. ఈ., రవళి, ఎ. ఎమ్. హెచ్. ఓ., రజని తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఎన్.జె.ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓస యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం రెడ్‌హిల్స్‌లోని మెహిదీ నవాబ్‌జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 500 మందిరోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుంచి వైద్యకోసంవచ్చే రోగుల సహాయకుల ఆకలిని తీర్చేందుకే తమ ట్రస్ట్ తరపున అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అన్నదానం తనకు అల్లా ఇచ్చిన గొప్ప వరంఅని, తాను బ్రతికున్నంతకాలం రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, కేంద్ర సంఘం ప్రతినిధి బి. శంకర్, జిల్లా ప్రతినిధి కుర్రాడి శ్రీనివాస్,వైదిక్,రాజు, క్లాస్ -4 ప్రతినిధులు ఖాదర్ బిన్ హ సన్,మహ్మద్ అతీఖ్,మిత్రులు జమాల్,ఉస్మాన్‌అలీ, రామకృష్ణారెడ్డి, ఏ.పి. ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ముస్తఫా,హబీబ్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నవీన్ యాదవ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత రెడ్డిని ఆయన నివాసంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కలిసారు. ఈ సందర్భంగా ఆయన సీఎంకు మొక్కను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కరీంనగర్‌లోని అమ్మవారి ఆలయంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి.

## ఎప్పటికీ మంచే విజయం సాధిస్తుంది : నర్సారెడ్డి భూపతిరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :చెడు ఎంత ప్రభావవంతమైనప్పటికీ... ఎప్పటికీ మంచే విజయం సాధిస్తుందని, అలానే మీ జీవితంలో ఎన్ని బాధలు ఉన్నప్పటికీ విజయదశమి నాడు రావణుడి దహనంతో పాటు ఆ మంటల్లో మీ బాధలు, కష్టాలు కూడా దహించిపోవాలని కోరుకుంటున్నానని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎట్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా “అలయ్ బలయ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : పటాన్చేరు లో ప్రముఖ ముదిరాజ్ సాంగ సేవకులు ఎట్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా “అలయ్ బలయ్” ఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ మహిళా మోర్చా ప్రదాన కార్యదర్శి జిల్లా దిశా కమిటీ సభ్యులు కొల్లోల సుజాత, కోలా రాజు ముదిరాజ్ , పటాన్చెరు డివిజన్ బూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ తదితర నేతలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న రవీందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత రవిం దర్ యాదవ్ జన్మదిన సంద ర్భంగా భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ జన్మదిన శు భాకాంక్షలు తలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను సన్మానించారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన విధంగా ముందుకు వెళ్లాలని అధినేత కేసీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ తెలిపారు.పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని కేసీఆర్ వెల్లడించారన్నారు. ప్రతి ఏడాది లాగే తమ అధినేత కేసీఆర్ ను కలిసి, తన జన్మదినంను జరుపుకోవడం సంతోషంగా ఉందని రవీందర్ యాదవ్ తెలిపారు.

## సరికొత్త రుచులకు వేదికగా నగరం నిలుస్తుంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:నగర ప్రజల ఆదరణ తో సరికొత్త రుచులకు నగరం వేదికగా నిలుస్తుందని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బ్రాండ్లు తమ బ్రాంచీలను నగరంలో ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఇది నగర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుజరాత్‌లో ఎంతో ప్రాచుర్యం పొందిన హెల్లి అండ్ చిల్లీ రెస్టారెంట్‌ను ఆయన ఖైరతాబాద్‌లో కార్పొరేటర్ విజయారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుడ్‌రంగంలో నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని ఏ దేశానికి చెందిన వారు వచ్చినా వారి వారి ఆహారపు అలవాట్లకు తగినట్లుగా ఆహారం దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు షుజావుదదీన్ మాట్లాడుతూ హెల్లి అండ్ చిల్లీ రెస్టారెంట్ ఫుడ్ రంగంలో ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సైతం నమోదై ఉన్నదని నాణ్యమైన సేవలకు ఇది పేరుగాంచిందని అన్నారు. ఈ రెస్టారెంట్‌లో వినియోగదారులు సరికొత్త అనుభూతికి లోనయ్యేలా బర్గర్, కాఫీలలో వారి పేర్లతో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు జమీర్, మహబూబ్ పాల్గొన్నారు.

## గోదావరి రుచులంటే ఎంతో ఇష్టం : హీరో నిఖిల్ సిద్దార్థ్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సినిమా తర్వాత ఎక్కువ కిక్కిచ్చే విషయం ఏదైనా ఉందంటే అది ఫుడ్ మాత్రమేనని... తనకు గోదావరి జిల్లాల రుచులంటే ఎంతో ఇష్టమని హీరో నిఖిల్ సిద్దార్థ్ అన్నారు. ఆల్విన్ ఎక్స్‌రోడ్ మియాపూర్‌లో కేజీఎఫ్(కృష్ణ గోదావరి ఫ్లేవర్స్) పేరుతో ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీఎఫ్ అనగానే ఎవరికైనా సినిమా గుర్తొస్తుందని కానీ ఈ పేరు నుంచి లోకల్ క్రియేటివిటీతో కృష్ణ, గోదావరి అంటూ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం బాగుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నగరంలో తమది ఇది తొలి బ్రాంచ్ అని త్వరలోనే నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలు తెరిచేందుకకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరికిపుడి గాంధీ మాట్లాడుతూ మనం బతకడంతో పాటు నలుగురిని బతికించాలని రెస్టారెంట్‌తో నలుగురికి ఉపాధి కల్పించడం మంచి విషయమని అన్నారు. భోజన ప్రియులకు రుచితో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జగదీశ్వర్‌గౌడ్, రవికుమార్ యాదవ్, మంజుల, రగునాథ్‌రెడ్డి, రాఘవరావు, నిర్వాహకులు శ్రీకాంత్ పెద్ది, సాగర్ సజ్జ, భరత్ చెమికల, సందీప్ తుమటి, ఫణి జెట్టి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## అపర్ణ సైబర్‌స్కేప్ మొట్టమొదటి దుర్గాపూజ, బతుకమ్మ, నవరాత్రి వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: అపర్ణ సైబర్‌స్కేప్ ఇటీవల దుర్గాపూజ, బతుకమ్మ మరియు నవరాత్రుల యొక్క మొట్టమొదటి గొప్ప వేడుకలను నిర్వహించింది, ఇది సంఘం యొక్క సాంస్కృతిక క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమం విభిన్న సంప్రదాయాలను ఒకచోట చేర్చింది, భారతీయ పండుగల యొక్క గొప్ప వస్త్రాన్ని ప్రదర్శిస్తూ నివాసితుల మధ్య ఐక్యత మరియు చేరికను ప్రోత్సహిస్తుంది. దేవి దుర్గను లోతైన భక్తితో పూజించారు. విస్తృతమైన ఆచారాలలో అందంగా రూపొందించిన విగ్రహాల ప్రతిష్టాపన, పుష్పాలు మరియు సాంప్రదాయ అలంకరణలతో అలంకరించబడి ఉంటుంది. నివాసితులు ప్రార్థనలు, కీర్తనలు మరియు నైవేద్యాలలో పాల్గొన్నారు, వారి భక్తిని వ్యక్తం చేస్తూ, బలం మరియు శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు కోరుతున్నారు. ఇది చాలా ప్రసిద్ధ ధునుచి నృత్యంలో నివాసితులు చురుకుగా పాల్గొన్నప్పుడు ఇది మంత్ర ముగ్దులను చేసే క్షణం. వివాహిత స్త్రీలు ఒకరిపై ఒకరు సిందూరం (వెర్మిలియన్) పూసుకుంటారు, దేవత పట్ల వారి ప్రేమ మరియు గౌరవాన్ని సూచిస్తుంది అక్టోబర్ 13,2024న నల్లగండ్ల సరస్సులో జరిగిన అపర్ణ సైబర్‌స్కేప్ కోసం దేవి దుర్గ యొక్క విసర్జన్







ఆధ్యాత్మికత మరియు సమాజ బంధాన్ని అందంగా విలీనం చేసే ఒక శక్తివంతమైన వేడుక. ఈ వార్షిక కార్యక్రమం దుర్గాపూజ యొక్క ముగింపును సూచిస్తుంది, ఇక్కడ భక్తులు ఒక వారం ఉత్సవాల తర్వాత అమ్మవారికి వీడ్కోలు పలికారు.

## పిఎస్ చైర్మన్ అరెకపూడి గాంధీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరి ఎమ్మెల్యే నివాసంలో దసరా శుభాకాంక్షలు తెలియజేసినారు. అదేవిధంగా నూతనంగా జగద్గిరిగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన నరసింహ , కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు గారిని శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజశేఖర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, తదికల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, దాకూరి అక్కిరెడ్డి, మురళీ కృష్ణ, కార్ల తిరుపతి రెడ్డి, వీరన్న, సత్యనారాయణ రెడ్డి ,సునీల్, మహేందర్ రెడ్డి, భూ లక్ష్మి, బాలశౌరి,సంపత్ రెడ్డి,స్వామి, కృష్ణారెడ్డి, రాజు, ఇతర కాలనీ సీనియర్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దసరా పండుగ పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కెపి. వివేకానంద్, కాలేరు వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఏసీ చైర్మన్ అరికపుడి గాంధీని కలిసిన శేరిలింగంపల్లి అవోపా సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దసరా పండగ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎంఎల్ఏ అరెకపూడి గాంధీ, సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు ని ఆర్య వైశ్య సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవి కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు, జోన్ సెక్రటరీ రఘు వంశి, మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రసాద్, కూకట్ పల్లి అధ్యక్షులు సురేష్ కుమార్, సతీష్, నవీన్, వెంకటేష్ తదితరులు.

## దివంగత ప్రొ. సాయిబాకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ సభ్యులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ప్రజా పోరాటం లో ప్రముఖ పాత్ర వహించడమే కాదు, నిత్యం ప్రజా సమస్యలు కొరకు పాటు బడిన మహా మనీషి ప్రొ. సాయిబాబా అని తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ రావు, అన్నారు. సోమవారం మౌలాలి లోని డా. సాయిబాబా నివాసం లో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు తో పాటు ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి, టఫ్ బృందం సభ్యులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం ఆయన పార్థి వ దేహాన్ని గాంధీ వైదగ్య కళాశాలకు తీసుకు వెళ్లి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు,ప్రజా కవులు, సామాజిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాయకుడు రామోజీ సినీసంగీత విభావరి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలాజీ ఇంటర్నేషినల్ ఆర్ట్స్ ఫౌండేషన్ ,గ్లోబల్ సర్వీసెస్ 150వ కార్యక్రమం త్యాగ రాయగానసభలో ఘనంగా నిర్వహిం చారు. తెలుగు హిందీ సినీసంగీత విభావరి నిర్వహిం చారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవారంగాల్లో దిగ్గజాలకు రత్న పురస్కారాలను ప్రదానం చేసారు.సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు టి.రామోజీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుబ్బిరెడ్డి ,గోవింద్, రామలక్ష్మి, వెంకటలక్ష్మి,దేవి వేమూరి, గోవిందలక్ష్మి,సరితలతో కలసి రామోజీ మధురంగా పాటలను ఆలపించారు.రామ్‌కుమార్, పీవీపీ అంజనీకుమారి,పి.వెంకటరమ తదితరులకు పురస్కారాలను ప్రదానం చేసారు.త్యాగరాయగానసభలో జరిగిన ఈ కార్యక్రమం జాతీయ నటుడు అమితాబచ్చన్ పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహించారు.

# చిలకలగూడాలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చర్యలు తీసకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్‌లో ఎక్కడచూసినా అక్రమ నిర్మాణాలే చిలకలగూడాలోని కింది బస్తీలోని సాయిబాబా వీధిలో అక్రమ నిర్మాణం ఇష్టానుసారంగా కొన సాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా వచ్చి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని పరిమితులు లేని అంతస్తులను ఆపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్– ఎస్.ముజీబ్‌హుస్సేనీలకు దసరా పండుగ శుభకాంక్షలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దసరా పండుగను పురస్కరించుకుని టి.ఎన్.జి.ఓస యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)లకు సోమవారం నాంపల్లిలోని కేంద్ర సంఘం ప్రధాన కార్యాలయంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్,కార్యదర్శి బుచ్చిరెడ్డి,కార్యవర్గ సభ్యులు,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఓమర్‌ఖాన్,కె. శ్రీనివాస్,వైదిక్,సభ్యులు ముఖీం,నాల్గవ తరగతి సంఘం నేతలు ఖాదర్ బిన్ హసన్,ఇ.ఎన్.టి. యూనిట్ నేత రాజు, స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ నేతలు ఫెరోజ్ అహ్మద్, ముజాహిద్, ప్రియ,సుదర్శన్, లక్ష్మిపతి,ఏజాజ్, సాధిఖ్,అథీఖ్,నవీన్‌లుకల్సి,కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలను ప్రత్యేకంగా శాలువాకప్పి,ఘనంగా సత్కరించి, పూలబోకే అందజేసి దసరా పండుగ శుభకాంక్షలు తెలిపారు.

## శైలజ శిమ్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహెూత్ర కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఓం పరంపర వ్యవస్థాపకురాలైన శైలజ శిమ్మ ఆధ్వర్యంలో సోమవారం అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహెూత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో లోకహిదార్ధమై అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహెూత్రం నిర్వహించడం జరిగిందని శైలజ శిమ్మ తెలిపారు. ఇటువంటి వినూత్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకమైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసుకున్నామని జ్యూరీ సభ్యుడు టీవీ అశోక్ కుమార్ ప్రకటించారు. రికార్డు నమోదు పత్రాన్ని ఓం పరంపర సంస్థ నిర్వాహకురాలు శైలజ శిమ్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్, శ్రీరామ్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, బి.వి.ఆర్ ఐటి హైదరాబాద్ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కే కవిత, విశ్వ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు గంప సుధాకర్, దేవాలయం ధర్మకర్తలు సిహెచ్ సోమేశ్వర్, కే ఎస్ వి రామారావు, జి రామస్వామి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సామూహిక అగ్నిహెూత్రం జరిపించడంపై పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రకృతికి సమాజానికి మానవాళికి ఉపయోగపడే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా జరగాలని ఆకాంక్షించారు.

# త్రో బాల్ క్రీడాకారిణి స్వాతికి ఎంపీ అనిల్ కుమార్ అభినందనలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఇటీవల ఇంటర్నేషనల్ త్రోబాల్ ఫెడరేషన్ ద్వారా త్రోబాల్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించిన క్రీడాకారిణి ఎ.స్వాతిని ఎంపీ (రాజ్యసభ) ఎం.అనిల్ కుమార్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన స్వాతిని అయన ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎ.మనోజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి నిమజ్జన వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని హుడా సాయి కాలనీ లో డప్పు చెప్పులు, వివిధ కళాకారుల నాట్య ప్రదర్శనతో అంగరంగ వైభవంగా నిర్వహించిన అమ్మ వారి నిమర్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు దీపావళి శ్రవణ్, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్యను కలిసి సమస్య వివరాలను తెలుసుకున్నారు. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్ మొగులయ్యను గౌరవ పూర్వకంగా సన్మానించారు. ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సీఐ నాగరాజు ఎస్సై లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు : కేటీఆర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :దేశంలోని ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు అని కేటీఆర్ అన్నారు. సోమవారం మౌలాలిలోని ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 'ఆరాధన' పద్యనాటకోత్సవాలు ప్రారంభం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 5రోజుల పద్యనాటకోత్సవాలు త్యాగరాయగానసభలో ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజు 'ద్వారక , మయసభల ఘట్టం'ను ప్రద ర్శించారు. ఎం.సాళ్వాచారి దర్శకత్వం వహించారు. బి.నారాయణస్వామి, ఎం.సాళ్వాచారి–లను ఈ కార్యక్రమంలో ఆత్మీయంగా సత్కరించారు. టి.బాబురాజు (శ్రీకృష్ణుడు), బి . నా రా య ణ స్వా మి (అర్జునుడు),ఎం.సాళ్వాచారి(దుర్యోధనుడు), గంగాధర్ (హార్మోనియం), వెంకటస్వామి(ఆహార్యం)..పాల్గొన్నారు. వేణుగోపాల్, నరేశ్‌ల మిమిక్రీ అలరించింది. లోకం కృష్ణయ్య, రమణాచారి ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్....

**- పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ - లబ్ధిదారునికి చెక్కులు అందజేత**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ కు చెందిన శివ శంకర్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5,00,000 /- ఐదు లక్షలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు సోమవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నివాసంలో లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నదని కొనియాడారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించండి: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. సోమవారం ఆమె, జోనల్ కమీషనర్ రవి కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కా ర్పొ రే ట ర్ మాట్లాడుతూ...అనేక కాలనీలలో రోడ్, కమ్యూనిటీ హాల్స్ పనులు చాలా రోజుల నుండి పెండింగులో ఉన్నాయని, త ఈ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేసి వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌలీకర్ శైలేంధర్, మౌలాలి డివిజన్ జాయింట్ సెక్రటరీ గౌలీకర్ దినేష్ కుమార్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. –(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)


## గచ్చిబౌలిలో వస్త్రం బై సింఘానియాస్‌ను ప్రారంభించిన మిస్ యూనివర్స్ ఏపి చందన జయరామ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వచ్ఛమైన చేనేత నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన సింఘానియా వారసత్వం నుండి గచ్చిబౌలిలోని ది ప్లాటినా లో ఏర్పాటైన వస్త్రం బై సింఘానియాస్ మొదటి స్టోర్ ను మిస్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్ 2024 చందన జయరామ్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా చందనా ఇక్కడి షోరూంలో కొలువుదీరిన ఫ్యాషన్ వస్త్రాలను తిలకిస్తూ సందడి చేశారు.మీడియాతో చందనా జయరామ్ మాట్లాడుతూ సమగ్రమైన షాపింగ్ అనుభవాన్ని అందిచేందుకు వస్త్రం ఇక్కడి ప్రాంతంలో ఏర్పాటు కావడం అభినందనీయమని, నేటి మగువల మనో భావాలు ..ఫ్యాషన్ ట్రెండ్ కు అనుగుణంగా ఫ్యాషన్ మిళిత వస్త్రోత్పత్తులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. సమకాలిన వస్త్రం బై సింఘానియాస్ డైరెక్టర్ , ఫ్యాషన్ డిజైనర్ శైలేష్ సింఘానియా మాట్లాడుతూ ఫాస్ట్ ఫ్యాషన్ ఉత్పత్తులతో పాటు చీరలు, సమకాలీన దుస్తులు, వైవిధ్యమైన ఫ్యాషన్ అవసరాలకు అనుగుణంగా రెడీ టూ వేర్ వంటి వస్త్రోత్పత్తులకు ప్రత్యేకతగా వస్త్రం అందుబాటులోకి తీసుకువచ్చామని, హైదరాబాద్ లో మరో నాలుగు బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వివరించారు.

## వాస్తుశిల్పికి సృజన అవశ్యం..

### గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ నిపుణుల ఉద్బోధ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : నిర్మాణ రూప కల్పన (ఆర్కిటెక్చరల్ డిజైన్) లో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలు అవశ్యమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) నిపుణులు అన్నారు.గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ విద్యార్థులు ఇటీవల లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ లో ఐఐఐడీ నిర్వహించిన ఐత్రీ సిరీస్ ఐదవ ఎడిషన్ లో పాల్గొన్నారు.ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అనుభవజ్ఞు లైన నిపుణుల మధ్య వారధిగా ఈ కార్యక్రమం పనిచేయడమే గాక, వారి నుంచి నేర్చుకోవడానికి, నిపుణులతో కొంత సమయం గడపడానికి తోడ్పడింది. నవీన్ పానుగంటి. షమిలా మీరన్, అమిత్ షాలతో సహా పేరొందిన ఆర్కిటెక్ట్ లు తమ వృత్తిపరమైన ప్రయాణాలు, డిజైన్ మెళకువలను విద్యార్థులతో పంచుకున్నారు. తరువాతి తరం వాస్తుశిల్పులను ప్రేరేపించడం, విద్యావంతులను చేయడం యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలకు వారు వివరణాత్మక జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. అంతే కాక, గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ విద్యార్థి సభ్యత్వ ధృవీకరణ పత్రాలను ఇవ్వడం విశేషం. ఆర్కిటెక్చరల్ ఎడ్యుకేషన్,ప్రొఫెషనల్ ఎదుగుదల ..రెండింటినీ ప్రోత్సహిస్తూ ఐఐఐడీ,గీతం ఆర్కిటెక్చర్ స్కూలు మధ్య కొనసాగుతున్న సహకారంలో ఇదో మైలురాయిగా నిలిచిపోనుంది. విద్యార్థులు,నిర్మాణ సంస్థల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఇది మరో విజయవంతమైన చొరవగా గుర్తించబడింది.

## ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు తూర్పు రైల్వే మాల్డా డివిజన్ నుండి సీఐబీ ఆర్డర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎలక్ట్రానిక్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తూర్పు రైల్వే జోన్‌లోని మాల్డా డివిజన్ నుండి సీఐబీ (కస్టమర్ ఇన్ఫర్మేషన్ బోర్డ్స్) అందించడానికి ఆర్డర్‌ను పొందిందనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఆర్డర్ కింద అభయ్‌పూర్, మాల్డా డివిజన్, తూర్పు రైల్వే స్టేషన్‌లో సీఐబీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.ఇది ఈ కంపెనీకి ఇటీవల వచ్చిన అనేక రైల్వే ప్రాజెక్ట్‌లలో మరో ఒకటి మాత్రమే. గతంలో, ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ సేలం డివిజన్‌లో ఎస్. జి. ఈ, ఎస్.ఏ స్టేషన్లలో టెలికాం ఆధారిత ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు కోసం దక్షిణ రైల్వే జోన్ నుండి అంగీకార పత్రాన్ని పొందింది. అంతేకాకుండా, ఈరోడ్‌లోని ఈ.ఎల్.ఎస్ లో ఫెసినేట్ సేవలను కూడా అందించింది.అంతే కాకుండా, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్‌లో 14 స్టేషన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కోసం టెలికాం మెటీరియల్ సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, కమీషన్ చేయడానికి అంగీకార పత్రం అందుక

## ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాపై మీరు చూపిన ప్రేమ ఎల్లప్పుడూ నాపై ఇలాగే కొనసాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

## జగద్గిరిగుట్ట సిఐ నరసింహని కలిసిన కమల ప్రసన్న నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సిఐ నరసింహ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమల ప్రసన్న నగర్ కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్, అసోసియేషన్ సభ్యులు తిరుపతి, బండప్ప, శంకర్, వెంకటేష్, రాఘవులు, రాములు, సుబ్బారావు, దశరథ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి, శాలువతో సత్కరించి, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి దసరా పండుగ శుభాకాంక్షల వెల్లువ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దసరా పండుగ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు సంజీవ రెడ్డి, మాధవరం రామారావు, నాయి నేనీ చంద్రకాంత్ రావు, జిల్లా గణేష్, చంద్రమోహన్ సాగర్, అల్లం మహేష్, క్రాంతి , సురేష్, సూర్యం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నటుడు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సినీ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం నటుడు రాజేంద్రప్రసాద్ ను ఆయన స్వగృహంలో మాజీమంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయత్రి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద, అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శ్రద్ధాంజలి ఘటించి రాజేంద్రప్రసాద్ దంపతులను ప్రమర్శించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## ఫతేనగర్ కనకదుర్గ ఆలయం నుండి తుల్జాబాల భవాని ఆలయానికి కాలినడకన



బాలానగర్ మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి భక్తులు ఫతేనగర్ వాసులు కాలినడకతో శ్రీ తుల్జా భవాని అమ్మవారికి మొక్కు బడులతో కొంతమంది భక్తులు కాలినడకతో ప్రారంభించారు. వీరు మూడు నుండి నాలుగు రోజులు నడక ప్రయాణంతో అమ్మవారి దగ్గరికి చేరుకుంటారు. వీరికి అమ్మవారి ఆలయ అర్చకుడు దుర్భల కాశీనాథ్ శర్మ వారికి అమ్మవారి ఆశీస్సులు అందించినారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని వారిని అభినందించారు. అమ్మవారి అనుగ్రహంతో వారు క్షేమంగా వారి వారి గృహానికి రావాలని అమ్మవారిని కోరారు.

## కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలో పాల్గొన్న దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్ నార్నె శ్రీనివాస రావు కు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్సాహంగా 'సిందూర్ ఖేలా' వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లో గల బంజారా ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా పూజా ఉత్సవాలలో బిజోయ దశమి రోజున మహిళలు సిందూర్ ఖేలా నిర్వహించారు. ఇది ఒక సంప్రదాయ బెంగాలీ ఆచారం. దుర్గాపూజ చివరి రోజు దుర్గామాతకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించారు. ఈ వేడుకలో ప్రధానంగా మహిళలు ఒకరికి ఒకరు సింధూరం పూసుకున్నారు. దుర్గమ్మకు వీడ్కోలు చెప్పే ఈ సంప్రదాయం ప్రేమ, ఐక్యత, స్త్రీ శక్తికి ప్రతీకగా నిలిచింది. ఈ వేడుకలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుభో విజయా అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# సికింద్రాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ సమీపంలోని కుమరి గూడ లోని ముత్యాలమ్మ గుడిలోకి సోమవారం తెల్లవారు జామున గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి అమ్మవారి విగ్రహాలను ధ్వసం చేశారు. దీనిని గమనించిన స్థానికులు వారిలో ఒకరిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కాగా వందలాది హిందూ సంఘాల నేతలు కార్యకర్తలు గుడి వద్దకు చేరుకుని నిందితులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు.... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 200 మంది పోలీసులు మోహరించి పరిస్థితి సమీక్షిస్తున్నారు. కాగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి ముంబైకి చెందిన సలీం సల్మాన్ ఠాకూర్ గా పోలీసుల దర్యాప్తులో తేలింది. అతని నుండి మరిన్ని వివరాలను సేకరించడానికి పోలీసులు నిందితుడిని ప్రశ్నిస్తున్నారు.

సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ నార్త్ జోన్ పరిధిలో ఇలాంటివి జరగడము మంచి పరిణామము కాదని, దోషులు ఎంతటి వారైనా వెంటనే శిక్షించాలని,దొరికిన వ్యక్తి వద్ద నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకొని ఇంకా ఎవరెవరు ఇందులో ఉన్నారో వారిని కూడా పట్టుకుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డైమండ్ చేశారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

హైదరాబాద్ నగరంలో హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని, కొంతమంది మతోన్మాద శక్తులు దాడికి పాల్పడి మతః కల్లోలాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొన్ని రోజుల్లోనే హైదరాబాద్ నగరంలో ఇది నాలుగో సంఘటన అని, ఇలా జరగడం బాధాకరమన్నారు.హిందూ దేవాలయాలపై విగ్రహాలపై దాడి చేసిన వారు దొంగతనాలు చేయడానికి వచ్చారని కొంత మంది పోలీసులు.... మరి కొంత మంది పోలీసులు మతిస్థిమితం లేకుండా దాడులు చేస్తున్నారని చెప్పడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నగరంలో హిందూ పండుగలు జరుపుతున్న వేళ రాత్రి పది దాటిన తర్వాత డీజేలు, సౌండ్ సిస్టం పెడితే కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసులు ఇలాంటి సంఘటనలు జరిగితే ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ ఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా అరెస్టు చేసి వారి వెనుక ఎవరెవరి హస్తము ఉన్నదో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గద్దర్ సినిమా అవార్డులపై కమిటీ సమావేశం

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : గద్దర్ సినిమా అవార్డుల ఎంపికపై విధివిధానాలు ఖరారు చేయడానికి సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అవార్డుల కమిటీ చైర్మన్ బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ దిల్ రాజు, సలహా మండలి సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, గుమ్మడి వెన్నెల, తనికెళ్ళ భరణి, డి. సురేష్ బాబు, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాది రెడ్డి, హరీష్ శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్, రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి హనుమంత రావు, ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలి

**- అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి**

**-జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణికి 78 ఆర్జీలు**





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి తో పాటుగా అడిషనల్ కమిషనర్లు యాదగిరి రావు, వెను గోపాల్ రెడ్డి అడిషనల్ సి సి పి గంగాధర్ విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయా ఆర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా నళిని పద్మావతి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా (6) విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 26 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 12, ట్యాక్స్ సెక్షన్ 06, సి.ఈ మెయింటెనెన్స్ 02, ఎఫ్.ఏ సెక్షన్ 02, ఎస్టేట్, అడ్వర్టైజ్ మెంట్, హెల్త్, ఎల్.డబ్ల్యూ.ఎస్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి.

జిహెచ్ఎంసి పరిధిలో ఆరు జోన్లలో మొత్తం 52 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 25, సికింద్రాబాద్ జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 05, చార్మినార్ జోన్ లో 04, శేరిలింగంపల్లి జోన్ లో 03, ఖైరతాబాద్ జోన్ లో ఒక అర్జీ వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజీ డా.రాంబాబు, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, సి.ఈ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, ఈ.వీ.డి.ఎం ఏసిపి సుదర్శన్, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -14 క్రికెట్ పోటీల్లో విజేతగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ





హైదరాబాద్, మేజర్‌న్యూస్: డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -12, అండర్-14 క్రికెట్ ఫైనల్ పోటీలు సోమవారం మోతీనగర్‌లోని డాన్‌బాస్కో స్కూల్‌లో నిర్వహించారు. డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీకి కోచ్‌గా బెంజిమెన్ వ్యవహరించగా అండర్-14 ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచారు. అండర్-12 క్రికెట్ ఫైనల్ పోటీలో సురేశ్ క్రికెట్ అకాడమీతో టీమ్‌తో డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్ తలపడగా సురేశ్ క్రికెట్ అకాడమీ టీమ్ మ్యాచ్ గెలిచి కప్ సొంతం చేసుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా స్వానిక్, బెస్ట్ బౌలర్‌గా మౌర్య, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విక్రాంత్‌లు నిలిచారు. అండర్-14 క్రికెట్ ఫైనల్ పోటీలో దీక్షిత్ క్రికెట్ అకాడమీ టీమ్‌తో డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ తలపడగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్ మ్యాచ్ గెలిచి కప్ సొంతం చేసుకున్నారు. అండర్-14లో గెలిచిన టీమ్ 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 193 పరుగులు సాధించగా ప్రత్యర్థి టీమ్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 190 పరుగులు మాత్రమే చేసి మ్యాచ్‌ని ఓడిపోయారు.డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ నుంచి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కెప్టెన్ సిద్ధార్థ, బెస్ట్ బౌలర్‌గా ఆర్య హరినాథ్‌రెడ్డిలు నిలిచారు. ఈసందర్భంగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ కోచ్ బెంజిమెన్ మాట్లాడుతూ అండర్-14 క్రికెట్ పోటీల్లో తన టీమ్ విజేతగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని, తన క్రికెట్ ప్లేయర్ల కష్టానికి ప్రతిఫలం దక్కిందని, ఇలానే కొనసాగుతూ మరిన్ని మ్యాచ్‌లలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలిపారు. తమ పిల్లలకు క్రికెట్‌పై ఉన్న మక్కువను గుర్తించి వారిని ప్రోత్సహించి, పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు పిల్లల తల్లిదండ్రుల సహకారం అందించినందుకు ఈసందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు తన డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ తరపున మరిన్ని పోటీల్లో పాల్గొని క్రికెట్ ప్లేయర్లను మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. గెలిచిన అనంతరం నిర్వహించిన సంబురాల్లో అండర్-14 ఫైనల్ కప్‌ను డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్‌కు కోచ్ బెంజిమెన్ చేతుల మీదుగా అందించగా పిల్లలు గెలిచిన ఉత్సాహంతో కేరింతలు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కోచ్ బెంజిమెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# 80 వేల భక్తులకు దర్శనం ఆలోచనలు టిడిబి విరమించుకోవాలి

## స్పాట్ బుకింగ్ రద్దు ఆలోచనను సైతం వెనక్కి తీసుకోవాలి : బేతి.తిరుమల రావు, యాప.తిరుమల్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శబరిమలలో ఈ మకరవిలుక్కు నుండి కేవలం 80 వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శబరిమల మణికంఠ స్వామి గ్రూప్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ డిమాండ్ చేసింది. కలియుగ దైవమైన అయ్యప్ప స్వామిని పదునెట్టాంబడినీ అధిరోహించి దర్శించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షల మంది భక్తులు అయ్యప్ప మాల ధరిస్తున్నారు. వారంతా మకరవిలుక్కు నుండి మొదలుకొని జ్యోతి దర్శనం కొరకు స్వామి దర్శనం కొరకు పరితపిస్తూ కఠినమైన దీక్ష చేస్తూ దర్శనం కోసం శబరిమల వెళ్తారని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల రావు శబరిమల మణికంఠ స్వామి గ్రూప్ ఫౌండర్ యాప. తిరుమల్ అన్నారు. ప్రభుత్వం మాత్రం భక్తుల మనోభావాలను పక్కన పెట్టి, రోజుకి కేవలం 80 వేల మందికి మాత్రమే దర్శనం వర్చువల్ క్యూ ద్వారా కల్పించడం సరైనది కాదని వారు అన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని, వారికి శబరిమల చేరుకుని అయ్యప్పను దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా అక్కడి ప్రభుత్వం, ట్రావెంకోర్ దేవస్వం బోర్డు చర్యలు చేపట్టాలని కోరారు . 80 వేల మందికి మాత్రమే దర్శనం అనే యోచనను విరమించుకుని, దర్శనం కొరకు ఇంతకు ముందు వలె స్పాట్ బుకింగ్ సైతం అమలు చేసి, భక్తులకు అయ్యప్పను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.



# జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఫ్లటర్ డిజిమేట్‌లో పెట్టుబడి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ న్యూస్ నెట్‌వర్క్ జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్, తమ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఫ్లటర్ డిజిమేట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడిని ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా, ఫ్లటర్ యొక్క ఈక్విటీ షేర్లు మరియు కన్వర్టబుల్ వారెంట్‌లలో జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడి పెట్టనుంది. డిసెంబర్ 31, 2024 నాటికి ఈ పెట్టుబడి పూర్తి కావాల్సి ఉంది.

ఫ్లటర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సొల్యూషన్స్ మరియు టెక్నాలజీ ఎనేబుల్డ్ సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది. ఈ పెట్టుబడితో, జీ మీడియా డిజిటల్ టెక్నాలజీ రంగంలో తమ సామర్థ్యాలను మరింతగా విస్తరించనుంది.

నిధుల సమీకరణ వ్యూహం

ఇదే సమయంలో, జీ మీడియా కార్పొరేషన్ రూ. 200 కోట్ల వరకు నిధులను సమీకరించేందుకు 13.33 లక్షల కన్వర్టిబుల్ వారెంట్ల జారీకి ఆమోదం తెలిపింది. ఈ నిధుల కేటాయింపులో కీలకమైన అంతర్జాతీయ సంస్థలు, యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, ఏ.ఎల్ మహా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ పి.సి.సి%-% ఓనిక్స్ , ఈ.బి.ఐ.ఎస్.యూ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్ వంటి సంస్థలు కూడా భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

జీ మీడియా యొక్క శక్తివంతమైన నెట్‌వర్క్

జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ భారతదేశంలోని అతిపెద్ద న్యూస్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ సంస్థ 1 గ్లోబల్, 4 నేషనల్ మరియు 11 ప్రాంతీయ భాషా ఛానెల్‌లతో సహా మొత్తం 19 టీవీ న్యూస్ ఛానెల్‌లు, 3 డిజిటల్-ఓన్లీ ఛానెల్‌లు, మరియు అనేక డిజిటల్ బ్రాండ్‌లను కలిగి ఉంది. డిజిటల్ రంగంలో కూడా కంపెనీకి 32 డిజిటల్ ప్రాపర్టీలు మరియు 7 మొబైల్ అప్లికేషన్ల నిర్వహణ ఉంది, ఇది జీ మీడియా యొక్క విస్తృత దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

# శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి అనుగ్రహంతో చేపట్టిన ప్రతి కార్యంలోనూ విజయం : ఎమ్మెల్యే వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ :శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కలవడం ద్వారా చేపట్టిన ప్రతి కార్యంలోనూ విజయం చేకూరుతుందని, శిష్ట రక్షణ దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతిసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగజ్జనని అయిన అమ్మవారి కటాక్షాలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటూ వేద పండితులు అమ్మవారి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని అమ్మవారి దయ, కృపాకటాక్షాలతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# గుండెపోటుతో మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మృతి

## నివాళులు అర్పించిన ప్రముఖ రాజకీయ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో కొద్ది రోజులుగా చికిత్స పొందుతూ గుండెపోటుతో శనివారం రాత్రి కన్నుమూసిన పౌరహక్కుల నేత, ఉద్యమ కారుడు,రచయిత,విద్యావేత్త, ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా (58) మృతి పట్ల పలువురు ప్రముఖులు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పౌరహక్కుల నేతలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు మౌలాలి జవహర్ నగర్ లోని శ్రీనివాస హైట్స్ లోని తన నివాసానికి తరలి వచ్చారు. కడసారి ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించుకుని పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించారు. డప్పు చప్పుళ్ళు, పాటలు, నినాదాలతో ఆయన పోరాటాన్ని కొనియాడుతూ జోహార్లు అర్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కోదండరాం, కేశవరావు, అల్లం నారాయణ,ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,నాయకులు కాలేరు వెంకటేష్, సుమన్ తదితరులు సాయి బాబా కుటుంబ సభ్యులను పరామర్శించారు.సాయిబాబా పడిన వేదనకు ఎవరు సమాధానం చెబుతారు....? : హరీశ్ రావు

సాయిబాబా మృతి బాధాకరమని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి, నిర్దోషిగా బయటికి వచ్చిన కొద్ది రోజు ల్లోనే ఆయన కన్నుమూయడం శోచనీయ మన్నారు.సుప్రీం కోర్టు నిర్దోషి అని తీర్పు ఇచ్చింది. కానీ దశాబ్ద కాలం పాటు ఆయనతో పాటు, ఆయన కుటుంబ సభ్యులు పడిన వేదన వర్ణనాతీతం. ప్రొఫెసర్ గా పని చేస్తూ, ఆ హోదాలోనే ప్రాణాలు వదలాలని ఆయన అనుకున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఉద్యోగం కూడా కోల్పోయారు. వంద మందికి శిక్ష పడినా ఒక నిర్దోషికి శిక్ష పడవద్దు అనేది న్యాయ సూత్రం. ఇది సాయిబాబా విషయంలో వర్తిస్తుందన్నారు.90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్నారు. అలాంటి వ్యక్తి పట్ల అక్రమ కేసులు పెట్టీ నిర్బంధించడం బాధాకర మన్నారు.ఆయన నిర్దోషిగా బయటికి వచ్చి స్వేచ్ఛా వాయువులు పీల్చేసమయంలో ఇలా జరగటం బాధాకరమన్నారు. తన కళ్ళు, శరీరాన్ని కూడా గాంధీ ఆసుపత్రికి డొనేట్ చేస్తూ ఆదర్శంగా నిలిచారని జోహార్లు అర్పించారు.

కేటీఆర్ కు నిరసన సెగ....మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మౌలాలిలో నిరసన సెగ తాకింది. సాయిబాబా నివాసానికి కేటీఆర్ వస్తున్నార న్న ముందస్తు సమాచారంతో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు ఇక్కడికి చేరుకున్నా రు. అంతకు ముందే అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, ఏకే మురుగేష్, మోనార్ భాగ్యానంద్ రావు, ఉస్మాన్, సయ్యద్ ఖలీల్ తదితరులు కేటీఆర్ జిందాబాద్ అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తూ, ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..సాయి బాబా అకాల మృతి బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించా రు. ఇదిలా ఉండగా ఆ సమయంలో అక్కడ ఉన్న కొందరు యువకులు కేటీఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పది సంవత్సరా లు సాయిబాబా జైలులో ఉన్నప్పు డు మీరు ఏం చేశారని, ఒక్కసారైనా మీరు ఆయనను పరామర్శించడానికి వచ్చారా..? ఇప్పుడు నివాళులు అర్పించడానికి ఎలా వచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం సాయిబాబా పట్ల పాశవికంగా వ్యవహరించిందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు.రాజ్యాంగ మౌలిక సూత్రాలు కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సాయిబాబా అని కొనియాడారు.నిర్దోషిగా ఉన్న తన తల్లిని చూసేందుకు సాయిబాబాను అనుమతించ లేదన్నారు. ప్రజాస్వామిక వాదులు అందరూ సాయిబాబా నిర్బంధాన్ని ఖండిస్తున్నారని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, నాయకులు దశరథ్, వీఎస్ బోస్, రవీంద్ర చారీ,జాతీయ సమితి నాయకులు ఈటీనర్సిహ,నిమ్మల నర్సింహా, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఉమా మహేష్,స్టాలిన్ మారుపాక అనిల్ కుమార్, చందు నాయక్,సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాంపల్లి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమాన్, సత్య ప్రసాద్,సహదేవ్, జంగయ్య,రవి, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్, కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, నాయకు లు సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, ఏకే మురుగేష్, భాగ్యానంద్ రావు, ఉస్మాన్, ఖలీల్, నవాబ్,తదితరులు హజరై సాయిబాబాకు ఘనంగా నివాళులర్పించారు







